క్లుప్తంగా

వైభవంగా పూర్ణాహుతి



వెల్దండ: మండలంలోని బైరాపూర్ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో మంగళవారం పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటలకు అర్చన, ధ్వజారోహన, హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం 5 గంటలకు నిత్యహోమం, పూర్ణాహుతి, బేరిపూజ, వాహనసేవ. ఎదురుకోళ్లు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. భక్తులు స్వామివారికి దర్శించుకున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

సైబర్‌నేరాలపై అవగాహన



పెంట్లవెల్లి: గుర్తుతెలియని వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ రామన్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో కమ్యూనిటీ పోలీసింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులు పోలీస్‌స్టేషన్‌లో నిర్భయంగా ఫిర్యాదు చేయాలన్నారు. ప్రజలతో ఫ్రెండ్లీ వాతావరణం నెలకొల్పేందుకు కృషి చేస్తున్నామన్నారు. క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోవద్దన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రామన్‌గౌడ్, జమీందార్ రాజేందర్‌గౌడ్, హారిక, మహేష్‌లు పాల్గొన్నారు.

ఘనంగా ఫుడ్ కమిషన్ చైర్మన్ జన్మదినం



కల్వకుర్తిరూరల్/చారకొండ: రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో గోలి యువసేన నాయకుడు చందురెడ్డి ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేశారు. అదే విధంగా చారకొండ మండలం జూపల్లిలో జీఎస్‌ఆర్ యువసే, బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. జీఎస్‌ఆర్ యువసేనా మల్లేష్ , రియాజ్, శివకృష్ణ, శ్రీను, గెల్వయ్య, రవి, రాజు కృష్ణయ్య, కార్యకర్తలు ఉన్నారు.

భూవివాదంలో నలుగురిపై కేసు నమోదు

బల్మూర్: భూవివాదంలో నలుగురిపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ బాలరాజు పేర్కొన్నారు. ఎస్‌ఐ వివరాల ప్రకారం మండల పరిధిలోని మహాదేవ్‌పూర్ శివారులో భూ యజమాని అచ్చంపేటకు చెందిన అంతటి మల్లేష్ సోమవారం కడీలను కూలీల సాయంతో పాతించాడు. అదే గ్రామానికి చెందిన కిరణ్‌కుమార్‌రెడ్డి, శశాంక్‌రెడ్డి, తిర్పతిరెడ్డి, చిన్నారెడ్డిలు అడ్డుకొని హద్దులను తొలగించారు. అక్కడ ఉన్న కొంతమందిపై చేయి చేసుకోవడంతో వారికి రక్తగాయాలయ్యాయి. భూ యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



వెల్దండ: మండలంలోని కొట్ర గ్రామానికి చెందిన వసంతపు మహేష్‌యాదవ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మంగళవారం బాధిత కుటుంబాన్ని 10వ తరగతి మిత్రులు పరామర్శించి ఓదార్చారు. వ్యక్తిగతంగా చందాలు వేసుకొని స్నేహితుని కుటుంబానికి రూ.27వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మట్ట చంద్రకాంత్, కొండల్‌యాదవ్, సాయిబాబు, గణేష్‌గౌడ్, వెంకటేష్, రాఘవేందర్, ప్రవీణ్, రిషివర్ధన్, జ్ఞానేశ్వర్ తదితరులు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కల్వకుర్తి: పట్టణంలోని అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను మంగళవారం పోలీస్ పెట్రోలింగ్ సిబ్బంది పట్టుకున్నారు. ఎస్‌ఐ మాధవరెడ్డి వివరాల ప్రకారం మండలంలోని మిట్టసదగోడుకు చెందిన శేఖర్ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నాడు. పెట్రోలింగ్ సిబ్బంది గుర్తించి సరైన పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

ఆహ్లాదకరం.. ప్రకృతి వనం

- వనం రక్షణకు ప్రత్యేక చర్యలు
- పచ్చని వాతావరణంతో కళకళ



ప్రకృతివనంలో పండ్లు, పూల మొక్కలు



మాధవస్వామినగర్‌లో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతివనం

పెంట్లవెల్లి: పల్లెల్లో ఆహ్లాదకరమైన వాతావరణం కోసం పల్లె ప్రకృతి వనాలకు గత ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూముల్లో అనువైన స్థలాన్ని ఎంపిక చేసి పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు. మండలంలో మాధవస్వామినగర్‌లో మాజీ సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీలు ఎంతో అద్భుతంగా ఆ గ్రామ వనాన్ని రూపుదిద్దారు. మూడేళ్ల కిందట రెండున్నర ఎకరాలలో దాదాపు 15 వేల మొక్కలను నాటి సంరక్షించారు. ప్రస్తుతం మొక్కలు ఏపుగా పెరిగి పచ్చని వాతావరణంతో కళకళలాడుతోంది. ఎన్నో రకరకాల పండ్ల మొక్కలు, పూల మొక్కలు నాటారు. ఆ మొక్కలు పచ్చని కళాతోరణంలా అందంగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వ భూమిలో ఆ గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రావణ్ కంపచెట్లు, బండలతో ఉన్న పొలాన్ని చదును చేసి వనం ఏర్పాటు కోసం ఎంతో కృషి చేశారు. ఉపాధి నిధులతో నిత్యం అందులో వర్కర్లు పనిచేసుకుంటూ చెట్లను పరిరక్షిస్తున్నారు. అందులో వేప, జామ, కానుగ, పూలు, పండ్లు ఇతర ఔషధ మొక్కలను నాటారు. వాగుల నుంచి 400 మీటర్ల పొడవునా రైతుల సహకారంతో మొక్కలకు నిత్యం నీరు పారే విధంగా పైపులైన్ ఏర్పాటు చేశారు. మరో ఎకరా ఇరువై కుంటల ప్రభుత్వం భూమిలో అదనంగా మరో 3500 పండ్ల మొక్కలను నాటారు. భావి తరాలకు ఆదర్శంగా ఉండేలా ఈ మొక్కలను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

వనం కనువిందు చేస్తోంది



గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ప్రకృతి వనం ఆహ్లాదకరంగా ఉంది. వనం ఏర్పాటులో సెక్రెటరీ కృషి ఎంతో ఉంది. ప్రకృతివనంలో ఉన్న చెట్లు కనువిందు చేస్తున్నాయి. ప్రతిరోజు గ్రామస్తులు వనానికి వచ్చి సేదతీరుతున్నారు.

– అంజన్న, మాధవస్వామినగర్

ఆదర్శంగా తీర్చిదిద్దుతాం



మాధవస్వామినగర్‌లో ఏర్పాటు చేసిన ప్రకృతి వనాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. నాలుగు ఎకరాలలో దాదాపు 18500 మొక్కలను నాటారు. పండ్లు, పూలు, ఇతర ఔషధాల మొక్కలు ఉన్నాయి. నిరంతరం పర్యవేక్షిస్తూ వనాన్ని కాపాడుతున్నాం.

– శ్రావణ్, పంచాయతీ సెక్రెటరీ

పొలం పనుల్లో రైతన్న నిమగ్నం



మంతటి శివారులో నేలను ట్రాక్టర్ సహాయంతో దున్నుతున్న రైతు

నాగర్‌కర్నూల్‌రూరల్: ఇటీవల కురిసిన వర్షాలతో రైతులు పొలం పనుల్లో నిమగ్నం అయ్యారు. వ్యవసాయ పనుల్లో బిజీబిజీగా గడుతున్నారు. ఈ నెల 25న రోహిణి కార్తి ఉండటంతో దుక్కులు దున్నుకుంటున్నారు. సోమవారం సాయంత్రం కురిసిన వర్షానికి వ్యవసాయ పనులు చేపట్టారు. కొన్ని గ్రామాల్లో రైతులు బోరు బావుల ద్వార నీటిని పారించి పొలాలను దున్నుకొని విత్తనం నాటేందుకు సిద్ధం అవుతున్నారు. పత్తి విత్తనాలు అందుబాటులో ఉంచాలని రైతులు కోరుతున్నారు.

బాధితులకు అండగా ఉంటాం



పరామర్శిస్తున్న సుధాకర్‌రావు

పెద్దకొత్తపల్లి: లోక్ సభ ఎన్నికల సందర్భంగా చిన్నకార్పాములలో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఘర్షణలో గాయపడిన బీజేపీ కార్యకర్తలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కోళ్ళశివ మంగళవారం రాత్రి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాడి చేసినవారిన కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. దళితులపై దాడిని మంత్రి జూపల్లి స్పందించాలని కోరారు. కార్యక్రమంలో బీమేష్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు సాతాని శివ, జగదీష్, మేకల శివ, గ్రామ అధ్యక్షుడు ఉపేందర్, విజయ్, వెంకటస్వామి, గణేష్, ఆనంద్, భాస్కర్, రాజు, నర్సింహ పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



గీతా యజ్ఞంలో పాల్గొన్న భక్తులు



శిఖర సంప్రోక్షణ చేస్తున్న పూజారి

తాడూరు: మండలంలోని శిర్సవాడలో లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండో రోజు మంగళవారం పుష్కరోత్సవం, గీతాయజ్ఞం, గణపతి పూజ, గజారోహణం, యజ్ఞాలు, సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. సామూహిక గీతా యజ్ఞం, శిఖర సంప్రోక్షణ, ఊరేగింపు భక్తిశద్ధలతో కొనసాగాయి. భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. నర్సింహస్వామి నామస్మరణ మార్మోగింది. పూజారి జగదీశ్వరాచారి, ఎంపీటీసీ రమేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాజేందర్‌రెడ్డి, గ్రామస్తులు ఆనంద్ పాల్గొన్నారు.

కారు ఢీ: ఒకరికి తీవ్రగాయాలు

వెల్దండ: మండల కేంద్రంలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలో నడుచుకుంటు వెళ్తున్న వ్యక్తిని కారు ఢీకొన్న ఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దాపూర్ గ్రామానికి చెందిన గుండాల శ్రీను రోడ్డు పక్కను నడుచుకుంటు కల్వకుర్తి వైపు వెళ్తున్నాడు. మండల కేంద్రానికి చెందిన సంతోష్‌చారి కారు శ్రీనును ఢీకొన్నది. ఈ ప్రమాదంలో శ్రీనుకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వెల్దండ సమీపంలోని యెన్నమ్స్ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ రవి తెలిపారు.

పొంచి ఉన్న ప్రమాదం



నాగర్‌కర్నూల్‌రూరల్: మండలంలోని పుల్జాల, మల్కాపూర్ గ్రామాల మధ్య స్తంభం పై ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. స్తంభం ఒకవైపు ఒరగడంతో ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాద భరితంగా మారింది. బలంగా గాలి వీచిన వర్షం పడిన ట్రాన్స్‌ఫార్మర్ కిందపడే ప్రమాదం ఉందని ఆయా గ్రామాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారికి ఆనుకొని రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌కు కింద దిమ్మె లేకుండా ఇనుప కడ్డీపైన ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చడం వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం చోటుచేసుకుంటుందోనని భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించి ఒరిగిన స్తంభాన్ని సరి చేయాలని, ట్రాన్స్‌ఫార్మర్‌ను దిమ్మెపై ఏర్పాటు చేయాలని కోరారు.

సదస్సును విజయవంతం చేయాలి

కల్వకుర్తిరూరల్: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించనున్న సీనియర్ మేట్ల సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు కోరారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీనియర్ మేట్లకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత



నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ మోహన్‌లాల్

అమ్రాబాద్: మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని ఎంపీడీఓ మోహన్‌లాల్ అన్నారు. మండలంలోని ఉప్పునుంతల(బీకే) గ్రామాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. పారిశుద్ధ్య పనులు, పల్లె ప్రకృతి వనం, నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పనులు అందరి కూలీలకు పనులు కల్పించాలని సిబ్బందికి సూచించారు. హరితహారం నాటికి మొక్కలు సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో ఈసీ రేణయ్య, టీ అంజనేయులు, పంచాయతీ కార్యదర్శికి సూచించారు.

క్షయ నివారణపై అవగాహన



కదిరెపాడులో క్షయ వ్యాధి నివారణపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

పాన్‌గల్: మండలంలోని శాగాపూర్, కదిరెపాడు గ్రామాల్లో క్షయ వ్యాధి నివారణపై వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కల్పించి అనుమానిత వ్యాధిగ్రస్తుల వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ.. రెండు వారాలకు మించి దగ్గు, రాత్రి వేళల్లో జ్వరం , స్వల్ప కాలంలో బరువు తగ్గడం, రాత్రి వేళల్లో చెమటలు పట్టడం వంటి లక్షణాలు ఉన్న వారు పీహెచ్‌సీలో వైద్య పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ అయితే క్రమం తప్పకుండా మందులు వాడితే రోగం నయమవుతుందన్నారు. ఆయా గ్రామాల్లో సర్వే చేసి అనుమానితుల నుంచి తెమడ పరీక్షల నిమిత్తం శ్లేను సేకరించినట్లు వారు తెలిపారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వర్షాకాలంలో సీజనల్‌గా వచ్చే వ్యాధులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిల్వ నీటితో దోమలు వ్యాప్తి చెంది వచ్చే వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, ఫైలేరియా, బోధకాల వంటి వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాంచందర్, సతీష్, మదన్‌గోపాల్, సుమిత్ర, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఆశాకార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మొక్కలు ఎండకుండా చర్యలు



ఒండ్రు మట్టి తరలింపు పనులను పరిశీలిస్తున్న ఏపీఓ కుర్మయ్య

పాన్‌గల్: ఎండల తీవ్రత మూలంగా నర్సరీలు, హరితహారంలో నాటిన మొక్కలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని సంరక్షించాలని ఏపీఓ కుర్మయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు దావత్‌ఖాన్‌పల్లి నర్సరీలో పెంచిన మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కలకు క్రమం తప్పకుండా వాటర్ క్యూరింగ్ చేయాలన్నారు. నర్సరీ మొక్కలకు ఎండ నుంచి రక్షణ కోసం గ్రీన్ నెట్ ఏర్పాటు చేయాలని సూచించారు. నర్సరీల్లో లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలన్నారు. దావాత్‌ఖాన్‌పల్లిలోని చెరువులో ఒండ్రు మట్టి తరలింపు పనులను ఆయన పరిశీలించారు. పనులకు వచ్చే రోజు వారీ కూలీల సంఖ్యను పెంచాలని, రైతులకు ఉపయోగపడే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పనుల వద్ద నీడ, నీటి వసతిని తప్పక ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు



సుదర్శన హోమం నిర్వహిస్తున్న అర్చకులు

బిజినేపల్లి: తిమ్మాజిపేట మండలంలోని అప్పాజిపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో మంగళవారం తులాభారం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతకు ముందు ఆలయంలో నర్సింహస్వామి వారికి అభిషేకం, పుష్పార్చన, సుదర్శన హోమం భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. లక్ష్మీ నరసింహస్వామి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలను తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అర్చకుడు కృష్ణమూర్తిశర్మ, భక్తులు పాల్గొన్నారు.

ఈదురు గాలులకు నేలకొరిగిన చెట్లు



నాగులపల్లి తండాలో

కోడేరు: మండల కేంద్రంతో పాటు నాగులపల్లి, నాగులపల్లితండాపాటు పలు గ్రామాల్లో మంగళవారం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. చెట్లు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు విరిగాయి. కోడేరు, జనుంపల్లి, తీగలపల్లి, కొండ్రావుపల్లి, పస్పులలో మామిడి కాయలు రాలి పోయాయి. నాగులపల్లితండాలో భారీ చెట్టు విరిగి పడిపోవడంతో మూడు విద్యుత్ స్తంభాలు కిందపడ్డాయి. గ్రామ పంచాయతీ కార్యాలయ రేకులు ఎగిరిలేచి కిందపడ్డాయని మాజీ సర్పంచ్ ఝాన్సి తెలిపారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి



గోపాల్‌పేట: జిల్లాలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు వేసవి అలవెన్స్‌లు, పనిముట్లకు రోజువారీగా రూ.20 చొప్పున ఇవ్వాలని, కూలీలు పనులు చేసే ప్రదేశం తగిన సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఆర్డీఓ నాగేంద్రం కు వినతిపత్రం అందించారు. ఇటీవల పాలికెపాడులో వడదెబ్బతో మరణించిన బంగారమ్మకు వెంటనే పరిహారం చెల్లించాలని, శ్రీరంగాపురం మండలం నాగసానిపల్లికి చెందిన గోవిందమ్మ ఉపాధి పనిచేస్తుండగా కాలు విరిగిందని, ఆస్పత్రి ఖర్చును ప్రభుత్వమే చెల్లించాలని, గోవిందమ్మ కోలుకున్నంతవరకు రోజువారీ మస్టర్ రాయాలని కోరారు. దత్తాయపల్లిలో ఉపాధి పనులు చేసిన వారికి పోస్టాఫీస్ వారు రెండు నెలలుగా కూలీ డబ్బులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు.

ముమ్మరంగా మామిడితోటల కటింగ్



పెద్దకొత్తపల్లి: మామిడి తోటలలో కాయలు కోసిన అనంతరం రైతులు తోటల కటింగ్‌ను ప్రారంభించారు. వర్షాలు కురువక ముందే రైతులు మామిడి చెట్లను కత్తిరించి కొమ్మలు తొలగించి చెట్లకు పాదులు చేసి ఎరువులు వేసేందుకు రైతులు సిద్ధం అవుతున్నారు. ఈ ఏడాది ముందస్తుగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలపడంతో రైతులు తోటల పనులను ప్రారంభించారు. మామిడి తోటలను కటింగ్ కోసం కడప జిల్లా నుంచి కూలీలు వచ్చి కత్తిరింపులు మొదలు పెట్టారు. మండలంలో 25 వేల ఎకరాలలో మామిడి తోటలు ఉన్నాయి. రైతులు తోటల పనుల్లో నిమగ్నం అయ్యారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి



నాగర్‌కర్నూల్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి



అచ్చంపేటలో..

నాగర్‌కర్నూల్: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ హాజరై రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో సేవ చేశారని కొనియాడారు. కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివని అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రామనాథం అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే వంశీకృష్ణ స్వగృహం వద్ద రాజీవ్‌గాంధీ వర్ధంతిని నిర్వహించారు.

కల్వకుర్తి టౌన్: పట్టణంలోని జీఎస్‌ఆర్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుదర్శన్ రెడ్డి, విజయ్‌కుమార్ రెడ్డి, శ్రీకాంత్, షానవాజ్, ఆనంద్ కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా నాయకులు నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు మోతిలాల్‌నాయక్, కిసాన్‌సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పర్వత్‌రెడ్డి, నాయకులు కృష్ణముదిరాజ్, ఎర్రశ్రీనుముదిరాజ్, నాగేష్‌గౌడ్, పుల్లయ్య, రమేష్, శ్రీనివాస్‌యాదవ్, తిరుపతిరెడ్డి, అలీ, నారాయణ, మల్లేష్‌ముదిరాజ్, బక్యనాయక్, రామచంద్రయ్య, తదితరులు ఉన్నారు.

మన్ననూర్: స్థానిక ఓం చౌరస్తాలో సీనియర్ నాయకుడు రహీం ఇంటి వద్ద రాజీవ్ గాంధీ 33వ వర్ధంతిని నిర్వహించారు. వెంకటరమణ, సత్యనారాయణ, హన్మంత్‌రెడ్డి, శివాజీ, కృష్ణయ్య, రషీద్, రాజేంద్ర ప్రసాద్, గోపాల్, జంగయ్య, బూతం వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

లింగాల: మండలంలోని ధారారంలో రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్‌రాథోడ్ నివాళులర్పించారు.

కొల్లాపూర్ రూరల్: పట్టణంలో అంబేడ్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రంగినేని జగదీశ్వరుడు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఎండీ ఎగ్బాల్, పసుపుల నరసింహ్మ, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కల్వకుర్తిలో..



మన్ననూరులో..